


# మనం

చిత్తూరు | తిరుపతి

బుధవారం 23, ఏప్రిల్ 2025

4 పేజీలు








## రాయచోటి లో త్రాగునీటి కి కటకట

రాయచోటి ఏప్రిల్ 22 మనం న్యూస్: కూటమి పాలనలో పదహేడేళ్ళు వెనుకబడిన జఠిలమైన సమస్య. జిల్లా కేంద్రంలో రెండు వారాలకోసారి వేలిగల్లు నీరు ప్రయివేటు ట్యాంకర్ల కు సైతం డిమాండ్ 15 ఏళ్లుగా నీటి సమస్య ఏంటో తెలియని పట్టణ ప్రజలకు తిరిగి పాత రోజులు గుర్తొచ్చేలా కూటమి ప్రభుత్వం లో తాగునీటి తో కటకట ఏర్పడింది రాయచోటి ప్రజలు గుక్కెడు నీరు కోసం అల్లాడుతున్నారు మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నన్నాళ్లు పట్టణ ప్రజల పట్టణ ప్రజలు బిందెలు తీసుకొని పరుగులు తీసిన దాఖలాలు ఏనాడు కనబడలేదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో తాగునీటి కష్టాలు 15 ఏళ్ల క్రితం దాదాపు మూడు దశాబ్దాల పాటు ఎదుర్కోవాల్సి వస్తోందని పట్టణ ప్రజలు వాపోతున్నారు గతంలో అప్పటి నాయకుడు ఇంటింటికి తిరిగి పానీ ఆయా క్యామా అడిగేవారని ఆయా సార్ అని జవాబిచ్చే వారమని మహిళలు అంటున్నారు నాలుగు రోజులకోసారి మునిసిపల్ వారు నీరు సరఫరా చేసేవారని తాము కూడ నీటి పన్ను సంతోషంగా చెల్లించేవారమని పట్టణ ప్రజలు చెబుతున్నారు ఇప్పుడు నీటి పన్ను కడుతున్నప్పటికి పదిరోజుల కోకసారి కూడ నీరు సరఫరా కావడం లేదని వాపోతున్నారు

2004 మహనేత వైఎస్ఆర్ ముఖ్యమంత్రి కాకముందు పట్టణప్రజలు దాదాపు మూడు దశాబ్దాలు త్రాగునీటి సమస్య ను ఏదుర్కోన్నారు ఎడ్లబండి లో పీపాలు కట్టుకోని తోపుడు బండ్ల లో బిందెల పెట్టుకోని సైకిళ్లలో లారీలలో బిందెలతో పట్టణ శివార్లలోని వ్యవసాయ బోర్ల బావుల దగ్గరికి వెళ్లేవారు పాత మునిసిపల్ కార్యాలయం వద్ద కుళాయి వద్ద అర్ధరాత్రి కి వచ్చే చుక్క చుక్క నీరు కోసం వందల మంది నిద్రహరాలు మాని బిందె నీరు కోసం పడిగాపులు కాసేవారు ప్రయివేటు ట్యాంకర్ల నీటి వ్యాపారం కూడ మూడు ట్రాక్టర్లు ఆరు ట్యాంకర్లు గా సాగింది నాటి కాలంలోనే బిందె నీరు అయిదు రుపాయలకు డిమాండ్ పలికిందంటే నాటి నీటి సమస్య ఏపాటిదో పట్టణంలో నివసిస్తున్న వారిని అడిగితేవే తేలుస్తోంది మహనేత వైఎస్ఆర్ ముఖ్యమంత్రి కాగానే పట్టణప్రజల దాహార్తిని తీర్చడానికి రోడ్లమడుగు వాటర్ స్కీం ద్వారా పట్టణ ప్రజలకు త్రాగునీరు తేప్పించారు జలయజ్ఞం లో త్వరితగతిన వేలిగల్లు ప్రాజక్టు ను పూర్తి చేసి డెడ్ స్టోరేజ్ నీటి ని రాయచోటి ప్రజలు త్రాగునీటి పథకం ద్వారా అందించారు రోడ్లమడుగు వేలిగల్లు ద్వారా నీరు పుష్కలంగా రావడంతో రోడ్లమడుగు వాటర్ స్కీం ను వీరబల్లి రామపూరం లక్కిరెడ్డిపల్లి వైపు మరలించారు రాయచోటి గ్రామ పంచాయతీ మునిసిపాలిటీ కావడం జనాభ పెరగడం 14 మండలాల కు వ్యాపార కేంద్రగా నిలవడం వల్ల రాబోయే పరిస్థితులను దృష్టిలో ఉంచుకోని గడికట నుంచి కృష్ణా జలాలు వేలిగల్లు తరలించి వాటర్ గ్రిడ్ స్కీం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి కుళాయి కుళాయి తిప్పినప్పుడల్ల 24 గంటలు సరఫరా అయ్యేలా వేవేలిగల్లు నుంచి పట్టణానికి మరో వాటర్ స్కీం 5 ఒవర్ హెడ్ ట్యాంకులు మంజూరు చేసింది గత ప్రభుత్వం కూటమి ప్రభుత్వం రావడం స్కీం పుర్తయితే శ్రీకాంత్ రెడ్డి కు మంచి పేరు వస్తుందని ఆపనులు నత్తనడక నడుస్తున్నాయి. పది నెలల క్రితం నాలుగు రోజులకోసారి వచ్చే నీరు ఇప్పుడు పదిరోజులకోకసారి రాకపోవడం పాత రోజుల ను కూటమి గుర్తుకుతీసుకోవస్తోందని పట్టణ ప్రజలు వాపోతున్నారు ప్రయివేటు ట్యాంకర్ల వైపు పట్టణ ప్రజలు ఖాళీ బిందెలతో తమ పనులన్నీ ప్రక్కన బెట్టి ఎదురు చూస్తున్నారు.

## మహిళల అభివృద్దే లక్ష్యం"గా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నది: సుధా రెడ్డి

### "మహిళల భద్రతే మా బాధ్యత" ప్రతి మహిళ "శక్తి యాప్" ను డౌన్లోడ్ చేసుకోవాలి...





చంద్రగిరి: రాష్ట్రంలోని మహిళల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తొండవాడ గ్రామంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారి సతీమణి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం. అధికారం చేపట్టిన తొమ్మిది నెలల్లోనే అభివృద్ధి పథంలో నియోజకవర్గం ముందుకు సాగుతోందని, పార్టీలకు సంబంధం లేకుండా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అఖండ దృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ఆమె అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఉచితాలకు లొంగకుండా అభివృద్ధిని కోరుకుని నానిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కసారిగా రూ.1000 పెన్షన్ పెంపు అమలు చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వం ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నదని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉచితంగా అందిస్తున్న టైలరింగ్, డిజైనింగ్, అగర్బత్తి, కర్పూరం, పేపర్ ప్లేట్, మొబైల్ రిపేరింగ్ వంటి స్వయం ఉపాధి శిక్షణ పొందడంతో మహిళలు స్వతంత్రంగా సంపాదిస్తూ, కుటుంబం మరియు సమాజంలో గౌరవంగా జీవించేందుకు సహాయపడతాయని తెలిపారు. రాజకీయాలకతీతంగా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల భద్రత కోసం "శక్తి యాప్" తీసుకొచ్చినట్లు డౌన్లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని కోరారు.

**చిన్నారి తన్విక్ సైకిల్ అందజేత**

మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డికి టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మణి యాదవ్ మేనల్లుడు తన్విక్ యాదవ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు.

"నాని అంకుల్ గెలిస్తే సైకిల్ కొని ఇస్తాను అని చెప్పారు. కానీ ఇప్పటికీ ఇవ్వలేదు" అని తన్విక్ చెప్పడంతో పులివర్తి సుధా రెడ్డి వెంటనే స్పందించి... "నువ్వు బాధపడకూడదు బాబు, నేను నీకు సైకిల్ తీసి ఇస్తాను" అని హామీ ఇచ్చి, అక్కడికక్కడే సైకిల్ కొనివ్వడంతో... సైకిల్‌పై ఎక్కిన తన్విక్ ఆనందంలో మునిగి పోయాడు. "ఇప్పుడు సంతోషంగా ఉందా నాన్న...?" అని అడిగిన సుధా రెడ్డి గారికి తన్విక్ చిరునవ్వుతో స్పందించాడు. ఈ చిన్నారి ఆనందం చూసిన ఆమె ముఖంలో సంతృప్తి కనిపించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, కుమార్ రాజా రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉమాపతి రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కాలం జగన్మోహన్ నాయుడు, బిసి మండల పార్టీ అధ్యక్షుడు మనీ యాదవ్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తపసి మురళి రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి మనోజ్ రెడ్డి ఎం గోపాల్ రెడ్డి సుబ్రహ్మణ్యం యాదవ్, రఘు యాదవ్, పి లోకయ్య ఆచారి, కోటీశ్వర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,డి సుదర్శన్ అయ్యప్ప, బాల కిషోర్, శేఖర్, వావిలూరు రాఘవ, మహిళా కార్యకర్తలు తపసి వరలక్ష్మి, ఎం అమరావతి, పులికంటి తేజవతి, సుకన్య, ఉష, కే భువనేశ్వరి, కే రాజేశ్వరి కూటమి పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వడ దెబ్బ గురించి విద్యార్థులకు అవగాహన...



చంద్రగిరి, ఏప్రిల్ 22 మనం న్యూస్ : చంద్రగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ ఆదేశాల మేరకు డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ మరియు ఎమ్పిహెచ్ఇఓ రామాంజనేయ రెడ్డి వడ దెబ్బ పై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రత మరియు దోమల వ్యాధులు వాటి నివారణ చర్యలు గురించి కూడా విద్యార్థులకు వివరించారు.పరిశుభ్రత వ్యక్తి గతంగానే కాకుండా, ఇంట్లో, పరిసరాలలో, తీసుకునే ఆహార పానీయాలు,ధరించే దుస్తులు అన్నిటా ఉండాలని సూచించారు. బయటి ఆహారాలు వద్దు అని,ఇంట్లో వండిన ఆహారమే శుభ్రమైనదని ఆరోగ్యకరమైనదని, బయట తీసుకునే ఆహారం నమ్మడానికి లేదని,ఆహారకల్తీ జరిగి ఉండవచ్చని కావున జాగ్రత్తగా ఉండాలని, ప్రజలను ఆకర్షించడానికై రంగులు కలపడమే కాకుండా రుచి,వాసనలకై అనేక రకాల లవణాలు, రసాయనాలు కలుపుతున్నారని విద్యార్థులకు ఆహారంపై జాగ్రత్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ వేసవికాలము ప్రారంభమైనందు వలన వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గం వరకు ఇంటి పట్టునే ఉండాలని,బయటికి వెళ్ళాల్సివస్తే గొడుగు, టోపి,తలపాగా వంటివి తలకు రక్షణగా ధరించాలని తెలిపారు. మంచి నీళ్ళు,ఉప్పు కలిపిన మజ్జిగ,ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు.నీరసం,కళ్ళు తిరగడం,తల నొప్పి, వాంతులు వంటి లక్షణాలు గాని ఉంటే వడదెబ్బగా భావించి అలాంటి వ్యక్తిని చల్లటి ప్రదేశంలో ఉంచి ప్రథమ చికిత్స చేసిన తరువాత వారిని వీలైనంత తొందరగా దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున పిల్లలు,వృద్ధులు, గర్భవతులు,బాలింతలు, ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధలు పడుతున్నవారు ప్రజలు అందరూ కూడా వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. లింగ వివక్షత నురూపు మాపాలని లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడిన వారికి శిక్షలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుజాత హెచ్ ఎమ్, ఇతర ఉపాధ్యాయులు, సుశీల, లక్ష్మి ఎఎన్ఎమ్ లు సుభాషిణి ఆశాకార్య కర్త విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ధరిత్రి దినోత్సవం సందర్భంగా కరపత్రాలు పంపిణీ.

వాల్మీకిపురం, ఏప్రిల్ 22, మనం న్యూస్: ధరిత్రి దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వాయల్పాడు పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ ప్రాంతంలోని ప్రజలకు కరపత్రాలు పంచిపెట్టి అక్కడి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ మాట్లాడుతూ మనిషికి ప్రకృతికి అవినాభావ సంబంధం ఉందని ప్రకృతి లేనిదే మానవ మనగడ లేదని అటువంటిది నేడు మనం ప్రకృతిని అనేక రకాలుగా ధ్వంసం చేస్తున్నామన్నారు. అందుకే పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం కోసం ప్రతి ఏటా ఏప్రిల్ 22న ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. నీరు, ఇంధనం, విద్యుత్ వంటి విలువైన వనరుల వినియోగంలో పొదుపు అలవర్చుకొని తద్వారా ధరిత్రి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు.





## ఘనంగా మోడల్ ప్రైమరీ స్కూల్ ఫేర్ వెల్ ఫంక్షన్

వాల్మీకిపురం,ఏప్రిల్ 22, మనం న్యూస్:వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామం మోడల్ ప్రైమరీ స్కూల్ 38 వ వార్షికోత్సవ సందర్భంగా ఫేర్ వెల్ ఫంక్షన్ మంగళవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులు చింతపర్తి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రెడ్డెప్ప, వాల్మీకిపురం ఎం.ఈ.ఓ 2 వెంకటలక్ష్మి మరియు చింతపర్తి సర్పంచ్ మహితా శేషాద్రి రెడ్డి హాజరయ్యారు. పిల్లలు నృత్యాలతో ఆహ్లాదకరంగా కార్యక్రమం స్టార్ట్ అయ్యి 5 వ తరగతి పిల్లలకు బహుమతులు ప్రధానం చేసి ఫేర్ వెల్ డే ఘనంగా జరిగింది. ఈ ఫంక్షన్ కి ముందుకు వచ్చి స్వచ్ఛందంగా దాతలు లంకిపల్లి మధుసూదన్ నాయుడు, లంకిపల్లి గురునాధ నాయుడు, వేముల రామమోహన్, కువైట్ వసీమ్ డొనేట్ చేసారు. వర్డ్ పవర్ కంపిటేషన్ లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపర్చిన విద్యార్థినులు గెడి నిహారిక, సుగూరి హర్షిణి లకు బహుమతులు, సర్టిఫికెట్స్ మరియు షీల్డ్ లు శ్రీమతి వనజ తరపున బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు నాగరాజ, ఉపాధ్యాయ బృందం శ్రీమతి వనజ, శ్రీమతి అనురాధ, శ్రీమతి శశికళ, శ్రీమతి సుమలత, యల్లప్ప, మల్లికార్జున, చంద్రశేఖర్ టీచర్స్ తో పాటు స్కూల్ చైర్మన్ గెడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## అడిగిన వరాలు ఇచ్చే కల్పవల్లిగా ప్రసిద్ధి కెక్కిన బుగ్గకాలువ బోయకొండ గంగమ్మ

మదనపల్లి ఏప్రిల్ 22 మనం న్యూస్: జాతర తొలి పూజలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. బుగ్గకాలువ బోయకొండ గంగమ్మ జాతర సందర్భంగా మంగళవారం నిర్వహించిన పూజా కార్యక్రమానికి మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు నిస్సార్ అహమ్మద్ కు పూలమాలలు వేసి దుశ్శాలువతో సన్మానించారు. అమ్మవారికి ఉదయం అభిషేకాల, పూజాది కార్యక్రమాలు నిర్వహించగా నిస్సార్ అహమ్మద్ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. పూజ కార్యక్రమాల అనంతరం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కోరిన భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా బుగ్గకాలువ గంగమ్మ ప్రసిద్ధి కెక్కిందన్నారు. నిత్యం భక్తుల పూజలు అందుకునే గంగమ్మకు ప్రతి సంవత్సరం వైభవంగా జారత నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. మదనపల్లె పట్టణ ప్రజానీకం గంగమ్మకు నిత్యం పూజలు చేసి భక్తి శ్రద్ధలతో కొలుస్తారని, మదనపల్లె ప్రజలు ఏదైనా శుభకార్యాలు తలపెట్టిన సమయంలో గంగమ్మను దర్శించుకుని వెళ్తే ఆ పని కోరిన విధంగా జరుగుతుందని ఇక్కడి ప్రజల నమ్మకం అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, భూత ప్రేత భయంతో బాధపడే వారు ఇక్కడ పూజలు చేస్తే అన్ని బాధలు తగ్గి సంతోషంగా వుంటారనే నమ్మకం ఈ ప్రాంత ప్రజలలో వుందని వెల్లడించారు. జాతర సందర్భంగా మదనపల్లె చూట్టూ పక్కల ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు.

నిస్సార్ అహమ్మద్ తోపాటు అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కరీముల్లా, హరి, లక్ష్మీదేవి, యూనస్, పవన్ తేజ, రవితేజ, వేణుగోపాల్ రెడ్డి, మహేష్, మల్లికార్జున రెడ్డి, శారద, నాగమణి నర్సింహులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## విద్యుత్తు స్మార్ట్ మీటర్లు వద్దు, భారాలు తగ్గించాలి

### సిపిఎం ప్రచార గోడ పత్రికలు విడుదల

మదనపల్లి,ఏప్రిల్ 22, మనం న్యూస్.:జగన్ సర్కారు పోయి, బాబు ప్రభుత్వం వచ్చినా ప్రజలకు విద్యుత్తు షాకులు తప్పడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. స్మార్ట్ మీటర్లు వద్దు, విద్యుత్తు చార్జీలు తగ్గించాలని కోరుతూ ప్రచార గోడ పత్రికలను మంగళవారం ఆవిష్కంచారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యుత్తు భారాలను ప్రజల మోయలేకపోతున్నారని, మేం అధికారంలోకి వచ్చిన వెంటనే తగ్గిస్తామని వాగ్దానం చేశారని తెలిపారు. అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా, తగ్గించకపోగా ఈ కాలంలో రూ.15,450 కోట్ల భారాలు మోపారని విమర్శించారు. బాదుడే బాదుడు పేరుతో రాష్ట్ర మొత్తం తిరిగిన తెలుగుదేశం పార్టీ నేతలు ఇప్పుడు మాత్రం ధరలు పెరుగుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. లోకేష్‌బాబు పాదయాత్ర సందర్భంగా స్మార్ట్ మీటర్లను పగలగొట్టమని పిలుపునిచ్చాడన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అవే స్మార్ట్ మీటర్లు వ్యవసాయానికి, గృహాలకు బిగించడం దుర్మార్గమని అన్నారు. ప్రజలు, రైతులు ఎవరూ పాత మీటర్ల స్థానంలో, స్మార్ట్ మీటర్లు బిగించమని అడగకపోయినా కోట్లాది రూపాయలు భారాలు ప్రజల మీద వేసి కంపెనీలకు లాభాలు చేకూర్చి పెడుతున్నారని అన్నారు. ఎక్కువమంది ఏ సమయంలో విద్యుత్తు వాడుకుంటారో ఆ సమయంలో యూనిట్ ధరలు పెంచే, టైమ్ ఆఫ్ డే విధానాన్ని కూటమి ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గం అన్నారు. విద్యుత్తు స్మార్ట్ మీటర్ల బిగించడాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని, టైమ్ అఫ్ ది డే విధానం రద్దు చేయాలని, విద్యుత్ బారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

## ప్లాంటేషన్ డ్రైవ్‌తో దివ్యరామం వాకర్స్ ఎర్త్ డే ఉత్సవం

2 లో



# నివాస స్థల ధ్రువపత్రాల మంజూరు కొరకు క్షేత్రస్థాయి పరిశీలన





శాంతిపురం మండలం ఏప్రిల్ 22 మనం న్యూస్: నేటి నుండి ఇంటి నివాస స్థల ధ్రువపత్రాల మంజూరు కొరకు క్షేత్రస్థాయి పరిశీలన స్పెషల్ డ్రైవ్ చేపట్టబడుతుందని ఎంపీడీవో ఎ.పి.ఆర్. కుమార్, ఎంఆర్వో జి.శివయ్య తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతి కార్యదర్శులు, విఆర్వోలు, డిజిటల్ సహాయకులు, సర్వేయర్లు మరియు ఇంజినీరింగ్ సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఎంఏవై 2.0 స్కీమ్ ద్వారా 2243 మందికి పక్కా గృహములు అవసరమని సర్వే ద్వారా ఖరారు చేసినారు. 1998 మందికి సొంత స్థలాలు ఉన్నందున వారికి ఇంటి నివాస స్థల ధ్రువపత్రాలు మంజూరు చేయవలసి ఉన్నందున ప్రత్యేక డ్రైవ్ ద్వారా నేటి నుండి ప్రతి గ్రామంలో పంచాయతి కార్యదర్శులు, విఆర్వోలు, డిజిటల్ సహాయకులు, సర్వేయర్లు మరియు ఇంజినీరింగ్ సహాయకులు లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి దరఖాస్తులు స్వీకరించి అర్హత కలిగిన వారికి నివాస స్థల ధ్రువపత్రాలు మంజూరు చేయబడుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు అందుబాటులో ఉండి తగిన డాక్యుమెంట్స్ సర్వే సిబ్బందికి ఇవ్వవలసినదిగా తెలియజేసినారు. అనంతరం సమావేశంలో రాళ్ళబూదుగూరు ఎస్.ఐ నరేష్ మాట్లాడుతూ గ్రామాలలో నిరుపయోగంగా ఉన్నటువంటి భవనాలు అదేవిధంగా ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారేందుకు అవకాశం ఉన్నందున వాటిపై దృష్టి పెట్టి వివరాలను ఇవ్వాలని గ్రామంలో రెండు ముఖ్యమైన ప్రాంతాలు మరియు సచివాలయం దగ్గర సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవలసినదిగా క్షేత్రస్థాయి సిబ్బందిని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే సమగ్ర అభివృద్ధి ఎంఈఓ రవీంద్రనాయక్



సుండుపల్లి ఏప్రిల్ 22 మనం న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యం లో ఉండి సమగ్ర అభివృద్ధి ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర నాయక్ పేర్కొన్నారు మండలంలోని జెసి కురవపల్లి గుండ్లపల్లి ఊర మాదిగ పల్లెలో ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యాభివృద్ధి ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి స్వతంత్రంగా ఆలోచించే కృత్యధార విధానం విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధి వ్యక్తిత్వం ఉంటుందని ప్రభుత్వ పాఠశాలచే మానసిక ఒత్తిడి లేని విద్యను అందించడం జరుగుతుందన్నారు ప్రభుత్వ పాఠశాలలోనే సంపూర్ణ విద్యార్హలతో ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని ప్రభుత్వ పాఠశాలల్లోని విశాలమైన ఆటస్థలం తరగతి గదులు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు యూనిఫామ్ మధ్యాహ్న భోజన పథకం పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తారని కావున పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది అలాగే ఫస్ట్ క్లాసులో ఊర మాదిగ పల్లెలో ఐదు మంది విద్యార్థులు గుండ్లపల్లి లో ఇద్దరూ జెసి కురవపల్లిలో ముగ్గురు విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భీమ్లా నాయక్ ఉపాధ్యాయులు గిరి ప్రసాద్ నాగమణి నాయక్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం

రాయచోటి ఏప్రిల్ 22 మనం న్యూస్ అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నాడు విద్యార్థిని విద్యార్థుల కోసం కెరియర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బి. సుబ్రహ్మణ్యం హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఈ రోజుల్లో విద్యార్థులు ఎన్నో అవకాశాలు ఎన్నో ఎంపికల మధ్య అయోమయానికి లోనవుతున్నారని ఒకప్పుడు ఇంటి పెద్దలు చెప్పినదానిని అనుసరించి చదువు పూర్తి చేసి ఉద్యోగం పొందేవారు కానీ నేటి పోటీ ప్రపంచంలో మన ఆసక్తులు నైపుణ్యాలు మార్కెట్ అవసరాలు ఇవన్నీ పరిగణనలోకి తీసుకొని కెరియర్ ఎంపిక చేసుకోవాలి.మనకి ఏ రంగంలో ఆసక్తి ఉందో ప్రాథమిక అవగాహనకు వచ్చిన తర్వాత లక్ష్యాన్ని నిర్దేశించుకునిలక్ష్యసాధనకు సరైన శిక్షణ మరియు కోర్సులను ఎంచుకోవాలని తెలియజేశారుముందుగా మీ శక్తి, ఆసక్తి, స్వభావం తెలుసుకొని సంబంధిత రంగంలో అనుభవం ఉన్నవారి సలహాలు తీసుకోవాలికెరియర్ కౌన్సిలింగ్ సెంటర్లు లేదా నిపుణులను సంప్రదించాలి

ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను అర్థం చేసుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరుచుకుని ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మపరిశీలన వ్యక్తి యొక్క ఆసక్తులు బలాలు స్వభావం గుర్తించడం ప్రస్తుతం మార్కెట్లో ఉన్న రంగాలు ఉద్యోగాలు వాటి అవసరాలు గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు

వ్యక్తిగత లక్ష్యాలను స్థిరీకరించడం మరియు వాటికి చేరుకునే మార్గాన్ని తయారు చేయడం

విద్య శిక్షణ నైపుణ్యాల అభివృద్ధికి తగిన ప్రణాళిక రూపొందించడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అభిప్రాయపడ్డారు కెరియర్ గైడెన్స్ కార్యక్రమం ద్వారా

సరైన రంగం ఎంచుకునే అవకాశం

టెన్షన్ ఒత్తిడి తగ్గడంస్వీయ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం సమర్థవంతమైన ప్రణాళికతో ముందుకు సాగడం వంటి అంశాలపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుందని వివరించారు ఈ సందర్భంగా స్పీకర్ బి. సుబ్రహ్మణ్యం ను సన్మానించి జ్ఞాపికను బహుకరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలాజీ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి....

**జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలి....**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

రాయచోటి, ఏప్రిల్ 22 మనం న్యూస్: పరిశ్రమల స్థాపనతోనే అన్నమయ్య జిల్లా అభివృద్ధి జరుగుతుందం ని జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రమోషన్ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి సత్వరమే అనుమతులను ఇచ్చేవిధంగా కృషి చేయాలన్నారు పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి బ్యాంకర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు పరిశ్రమల స్థాపన కోసం వచ్చిన దరఖాస్తులు ఏ శాఖ వద్దా పెండింగ్ ఉండకూడదని నిర్ణీత కాలవ్యవధిలో వాటిని అనుమతించాలని స్పష్టం చేశారు నిర్దేశిత లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు ఏపీఐఐసీ ద్వారా ప్లాట్ల కేటాయింపులో రెవెన్యూ శాఖ మరియు ఏపీఐఐసీ జెడ్ ఎం లు సమన్వయం చేసుకొని త్వరగా ప్లాట్లను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కృష్ణారావు సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ పై రాయితీ పావలా వడ్డీ పథకం కింద వడ్డీ రాయితీ పీఎం ఈజిపి కార్యక్రమంలోని వివిధ అంశాలు పీఎం విశ్వకర్మ యోజన ఏపీఐఐసీ వారి ఆధ్వర్యంలో జరిగే ప్లాట్ల కేటాయింపు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్కు వివరించగా పెండింగ్లో ఉన్న అంశాలను త్వరగా పరిష్కరించి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు జిల్లాలో దాదాపు 27 లక్షల ప్రోత్సాహక రాయితీలు అందివ్వడం జరిగిందని పేర్కొన్నారు

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కృష్ణారావు, ఉమ్మడి కడప జిల్లా జెడ్ ఎమ్ శ్రీనివాసమూర్తి, ఎపిఐఐసి జెడ్ ఎం మూర్తి,ఎల్డిఎం, డి ఐ ఏ అసోసియేషన్ సభ్యులు రాజశేఖర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శివ శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కురబలకోట, ఏప్రిల్ 22, మనం న్యూస్: మదనపల్లి దగ్గరున్న వెలుగు స్కూల్, కూరపర్తి అనాధాశ్రమం, ధాత్రి ఫౌండేషన్ లో బెంగళూరు మహా నగరంలోని ప్రముఖ పిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శివ శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఇతని స్వగ్రామం కురబలకోట మండలం, మట్లి వారిపల్లి గ్రామం పెద్ద పల్లి. జన్మదిన సందర్భంగా ఇతను

అన్నదానం, సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆలయాల్లో పూజలు జరిపారు. శివశంకర్ రెడ్డి సతీమణి పీసీ. లక్ష్మి ప్రసన్న, పిఎస్ఆర్ గ్రూప్ ఎండి రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. మట్లివారిపల్లి గ్రామం పెద్దపల్లి కి చెందిన శివశంకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించారు. చిప్పిలి గ్రామంలోని శ్రీ పాలేటి గంగమ్మ ఆలయంలో శివశంకర్ రెడ్డి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు. అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని దీవించారు. శ్రీ పాలేటి గంగమ్మ గంగమ్మ దేవస్థానంలో అభిషేకాలు, పూజలు వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా వెలుగు ప్రత్యేక ప్రత్యేక పాఠశాల, అనాధాశ్రమం, కూరపర్తి అనాధాశ్రమం, ధాత్రి ఫౌండేషన్ వ ృ ద ా ్ధ ( శ ్ వ ు ం ల ో అల్పాహారం,అన్నదానం ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వారి నుండి శివశంకర్ రెడ్డి దంపతులు ఆశీర్వాదం తీసుకున్నారు. ముమ్ముందు తన సహాయ సహకారాలు అనాధశ్రమాలకు ఉండగలవని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్ రెడ్డి బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ప్లాంటేషన్ డ్రైవ్‌తో దివ్యరామం వాకర్స్ ఎర్త్ డే ఉత్సవం



తిరుపతి, ఏప్రిల్ 22: ప్రపంచవ్యాప్తంగా నేడు భూమి దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. అందులో భాగంగా తిరుపతిలోని దివ్యరామం వాకర్స్ స్థానిక శ్రీహరి కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలకు తోడ్పడటానికి సుగంధ ద్రవ్య వృక్షజాతికి చెందిన "మేరేడు" మొక్కతో సహా పలు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్ వి యూ మాజీ వి సి ప్రొఫెసర్ రాళ్లపల్లి రామమూర్తి మాట్లాడుతూ, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను అరికట్టడమే కాకపోతే కార్బన్ సింక్‌లుగా పనిచేసే మొక్కల జాతుల పెంపకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. "యువత నాయకత్వం వహించి, పెద్దలకు మార్గనిర్దేశం చేయాలన్నారు. సంస్కృతంలో క్షమయా ధరిత్రిగా పిలువబడే తల్లి భూమిని రక్షించడంలోని అవసరాన్ని వివరిస్తూ పర్యావరణాన్ని రక్షించడం పౌరులందరి ఉమ్మడి బాధ్యత అని ఆయన అన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారి రవి, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో చోటు చేసుకున్న జాప్యాల గురించి వచ్చిన నివేదికలను ప్రస్తావించారు. సకాలంలో చర్య తీసుకోవల్సిన ఆవశ్యకత గురించి చెప్పారు. గీతం, గేట్ కళాశాలల చైర్మన్ డాక్టర్ తమ్మినేని వేంకేశ్వర్లు మాట్లాడుతూ మన గ్రహాన్ని కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ స్థిరమైన సామాజిక ప్రయత్నాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో భాగంగా, పి. రమేష్ రెడ్డి హాజరైన వారందరితో.. వారం చివరి నాటికి ఒకటి లేదా రెండు మొక్కలు నాటాలని, వాటి సరైన పెరుగుదలను సంరక్షణను పర్యవేక్షించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పలవలి రామచంద్రారెడ్డి, భూమి తల్లిని రక్షించడానికి తమ మద్దతుగా నిలిచి సామూహిక ప్రతిజ్ఞ చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జి.సి. రాజేంద్ర రెడ్డి, ఆర్. శేఖర్ నాయుడు, ఓలేటి చంద్ర, అమర్‌నాథ్ రెడ్డి, రామనాథ రెడ్డి, నరసింహారెడ్డి, ఎల్ఐసి బాబు తదితర స్థానికులు మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు..

## ఫాక్స్ లింక్ బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి ఏప్రిల్ 22, మనం న్యూస్, రేణిగుంట మండలంలోని మల్రిగుంట సర్కిల్ వద్ద జరిగిన బస్సు ప్రమాద క్షతగాత్రులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డుకు అడ్డంగా ఉన్నటువంటి ట్రాక్టర్లు తప్పించబోయి ప్రమాదానికి గురైన బస్సు నందు సుమారు 40 నుంచి 45 మంది గాయాల పాలయ్యారు అని తెలిసి హుటాహుటిన బాలాజీ ఆసుపత్రి , అమర హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం అమరా హాస్పిటల్ నందు క్షతగాత్రుల కు అందుతున్నటువంటి మెరుగైన వైద్యానికి అమర హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మునిరాజా,శ్రీకాళహస్తి మండల యువత అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండల ఉపాధ్యక్షులు నరసింహ, నగేష్,తేజ రాయల్ తదితరులు పాల్గొన్నారు

## ఒలంపియాడ్ పరీక్షల్లో మరోసారి సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



శ్రీకాళహస్తి ఏప్రిల్ 22, మనం న్యూస్, పట్టణంలోని స్థానిక జయరాం రావు వీధి లోని శ్రీ చైతన్య పాఠశాలలోని విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభను చాటుకున్నారు. పోటీలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు మొదటి బహుమతిగా ట్యాబ్ గెలుచుకున్న ఎంపీ జాహ్నవి రెండవ బహుమతిగా షోయబ్ పఠాన్ మూడవ బహుమతి మోక్షజ్ఞ మరియు మనస్విని నాలుగవ బహుమతి సంజయ్ మరియు జ్ఞాపిక ఐదవ బహుమతి ముని మేఘన శ్రీ, ఇన్నయ్య విద్యార్థులను బహుమతులు అందజేసి అభినందించారు ఈ సందర్భంగా ఎం ఈ ఓ -1 భువనేశ్వరి ,ఎంఈఓ- 2 బాలయ్య మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ధైర్యంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా వారిని తీర్చేదిద్దాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం జి. సురేష్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు , వైస్ ప్రిన్సిపల్ సుధాకర్, ఏవో శివరామరాజు, డీన్ శంకర్ ప్రైమరీ ఇంచార్జ్ మాధవి లత పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ చలివేంద్రాలు ప్రారంభించిన కోటా వినుత



శ్రీకాళహస్తి ఏప్రిల్ 22, మనం న్యూస్, వేసవి తీవ్రత దృష్ట్యా శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకి దాహాన్ని తీర్చడానికి మంగళవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి కోటా వినుత పలుచోట్ల డొక్కా సీతమ్మ పేరిట చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం లో 5 చోట్ల ( 1. రామసేతు వంతెన, 2. అగ్రహారం బాయ్స్ హై స్కూల్ , 3. పొన్నాలమ్మ గుడి, 4. కొత్త పేట కార్గిల్ సెంటర్ వద్ద, 5. వి ఎం సి సర్కిల్ చెన్నై రోడ్డు ) 5 చలి వేంద్రాలు "డొక్కా సీతమ్మ చలి వేంద్రాలు" పేరుతో ప్రారంభించారు.లిఆమె చేతుల మీదుగా అక్కడికి వచ్చిన ప్రజల దాహార్తి తీర్చారు.


ఈ కార్యక్రమంలో ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, నాయకులు లక్ష్మి, రాజ్య లక్ష్మి, దుమ్ము రాయల్, గరిక సురేష్, తొట్టంబేడు ఇంఛార్జి పేట చంద్రశేఖర్, నాయకులు రిటైర్డ్ యం.ఆర్.ఓ.చంద్రశేఖర్ రావు, పేట చిరంజీవి, లక్ష్మణ్ యాదవ్, జ్యోతీ రామ్, రవి కుమార్ రెడ్డి, నితీష్, దినేష్, ఉదయ్, హేమంత్ గౌడ్, నవీన్, మని, సిద్దుల గారి ప్రసాద్, గోపి , తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలపై కాణిపాకంలో ప్రమాణక సిద్ధమా..!




రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని పై అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాఘవ కన్స్ట్రక్షన్ పేరుతో డూప్లికేట్ బిల్లులతో గ్రావెల్ దోచుకుంది మీరు కాదా అని పేర్కొన్నారు. నెనూరు వద్ద మట్టి మాఫియా పాల్పడినప్పుడు ఆ చెరువు తూములు కూడా ధ్వంసం చేసి మట్టిని తలలించి అమ్ముకునింది మీరే కాదా అని గుర్తు చేశారు. నీతి నిజాయితీకి మారుపేరైన ఎమ్మెల్యే పులివర్తి నాని పై అభండాలు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇలాంటివి మరలా పునరావతమైతే తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ చంద్ర నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కొట్టే ధనంజయ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని సి. రామాపురం గ్రాముల ఎక్కదాకుల సర్వేనెంబర్ 95 లో సుమారు 18 ఎకరాలు రైతుల భూమిని లాక్కుంది మీరు కాదా అని ఎద్దేవా చేశారు. భూమి ఇసుక మట్టి మాఫియా కు మారుపేరుగా నిలిచింది మీ కుటుంబమే అందుకు తగిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయని చెప్పారు. కాణిపాకం లో ప్రమాణానికి మేము సిద్ధంగా ఉన్నామని మీరు సిద్ధమేనని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహారెడ్డి, కోరా హరిప్రసాద్ , ముని రామిరెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి, తాటి రెడ్డి వెంకటేష్ రెడ్డి, ముద్దుకృష్ణారెడ్డి, బండారు ధనంజయులు, మోహన్ రెడ్డి, బాల ప్రసాద్ పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్




కురబలకోట, ఏప్రిల్ 22, మనం న్యూస్:మండలం లోనిముదివేడు పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పాల్గొని రౌడీషీటర్లుగా వున్న వారిని ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. రాబోయే రోజుల్లో ఎవరూ కూడా ఎలాంటి నేరాల్లో పాల్గొనకూడదని హెచ్చరించారు. కుటుంబాలను నాశనం చేసుకోవద్దని సూచించారు



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సినీనటులు విజయకుమార్, శ్రీదేవి

తిరుమల,ఏప్రిల్ 22,మనం న్యూస్:కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సీనియర్ సినిమా నటుడు విజయ కుమార్, కూతురు సినీమా నటి శ్రీదేవితో కలసి మంగళవారం ఉదయం స్వామివారి నైవేద్యం విరామ సమయం అనంతరం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.స్వామి వారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల పత్రికా ప్రతినిధులతో సినీ నటి శ్రీదేవి మాట్లాడుతూ కుటుంబ సమేతంగా తిరుమల స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అని అన్నారునారా రోహిత్ తో కలసి నటించిన సుందరకాండ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది ప్రేక్షకులందరూ ఆ సినిమా చూసి మాకు మంచి విజయాన్ని అందించి ఆశీర్వదించాలని స్వామి వారిని కోరుకున్నానని తెలిపారు.

## బంగారుపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు పోషణ్ పక్వాడ కార్యక్రమం. సిడిపిఓ వాణి శ్రీదేవి.




చిత్తూరు జిల్లా బంగారుపాలెం ఏప్రిల్ 22.మనం. న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండల పరిధిలో గల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందు పోషణ్ పక్వాడ కార్యక్రమం మంగళవారం సిడిపిఓ వాణిశ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల ఎంపీపీ అమరావతి, ఇన్చార్జి ఎంపీడీవో శ్రీధర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిడిపిఓ వాణిశ్రీదేవి మాట్లాడుతూ, ఏడవ పౌష్టికోత్సవం ఏప్రిల్ 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించమని, చివరి రోజు మంగళవారం ప్రాజెక్టు స్థాయిలో నిర్వహించామని తెలిపారు. తల్లులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ 1000 రోజుల సంరక్షణ ప్రాముఖ్యత, తల్లిపాలు ప్రాముఖ్యత, పోషన్ ట్రాకర్లో స్వీయ నమోదు విధానం, సీఎం ఏఎం నిర్వహణ, పోషకాహార లోపం లో ఉన్న ఆరు సంవత్సరాల లోపు పిల్లల బాగోగుల గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. పోషకాహార వంటకాలు ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్కువ బరువు జనన స్థాయిలను తగ్గించడమే పోషన్ పక్వాడ లక్ష్యం.



టాటా ట్రస్ట్ సూపర్వైజర్ సుప్రియ. సత్యవేడు, ఏప్రిల్ 22,మనం న్యూస్. తక్కువ బరువు జనన స్థాయిలను తగ్గించడమే లక్ష్యంగా పోషన్ పక్వాడ కార్యక్రమం చేపట్టినట్టు సత్యవేడు టాటా ట్రస్ట్ సూపర్వైజర్ సుప్రియ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తమారికుప్పం ఎంఆర్ కండ్రిగ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్ చెంచులక్ష్మి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టాటా ట్రస్టు సూపర్వైజర్ సుప్రియ మాట్లాడుతూ పిల్లల పోషకాహార లోపం, రక్తహీనతను గుర్తించి సరి చేయాల్సి ఉందన్నారు.ప్రధానంగా జీరో నుంచి ఆరు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలు,పాలిచ్చే తల్లుల పుష్కరణ స్థితిని మెరుగుపరిచేందుకు నిర్వహించే కార్యక్రమమే పోషన్ పక్వాడ అన్నారు.పోషక ఆహారంతో కూడిన ఆహారం తీసుకుంటే రక్తహీనతకు గురయ్యే అవకాశాలు లేవన్నారు.అందువల్ల దీనిపై పిల్లల తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుమునుపు పోషక విలువలతో కూడిన పలు రకాల పండ్లు కూరగాయలతో పోషణ్ పక్వాడ రంగుల ముగ్గులు వేసి ప్రదర్శించారు.కార్యక్రమానికి ఉపాధ్యాయులుసుబ్రహ్మణ్యం,అంగన్వాడి కార్యకర్తలు అనిల,గౌరీ,స్వర్ణలత,మాల,మునీశ్వరి, అములు,గౌతమి,మీన,పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందాం: సీఈఓ రవికుమార్

### వృక్షాలు ప్రకృతికి పచ్చని దీపాలు - ఎంపీడీవో గిడ్డయ్య



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 22 మనం న్యూస్: ప్రతి ఒక్కరూ పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందామని తిరుపతి జిల్లా సీఈఓ రవికుమార్ అన్నారు . మంగళవారం సీఈవో రవికుమార్ చిన్న గొట్టిగల్లు ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవ సందర్భంగా ఎంపీడీవో గిడ్డయ్య మాట్లాడుతూ జన జీవన స్రవంతితో చెట్లు నాటడం వల్ల పరిసరాలల్లో అహల్లాదకరమైన వాతావరణంతో పాటు, పీల్చుకోవడానికి స్వచ్ఛమైన గాలి, వర్షాలకు ఆధారితమైన చెట్లు సారవంతమైన భూమికి పట్టుత్వాన్ని నిలుపుతాయాని పేర్కొన్నారు. ప్రకృతి వైఫల్యాల ప్రభావం మానవ జీవన మదుగులపై దుష్ప్రభావని చూపెడతుందన్నారు. చెట్లే జీవకోటి ప్రాణులకు మూలాధారమని,చెట్లు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. చెట్లు మానవుని నేస్తాలుగా పేర్కొంటూ వృక్షాలు ప్రకృతిలో పచ్చని దీపాలని, అలాంటి దీపాలను ఆరిపోనివ్వకుండా ప్రతి ఒక్కరూ ఒక చెట్టును నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో సతీష్ కుమార్ డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పల్లి పంచాయతీ మిట్టపల్లిలో మహాభారతం

### 20 తేది నుండి. 1.5.2025. తేదీ వరకు మహాభారతం



బంగారుపాలెం ఏప్రిల్ 22 మనం న్యూస్. పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలి మండలంలోని సంక్రాంతి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో మిట్టపల్లి లో శ్రీ ధర్మరాజులకు గుడి ఆలయంలో. 20వ తేదీ నుండి 1. వ తేదీ వరకు అంగరంగ వైభవంగా మహాభారతం నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త దేవానంద్ రెడ్డి. కమిటీ సభ్యులు జి. చంద్రశేఖర్ రెడ్డి.టీ. మోహన్.ఎం. హరి.కే. భాస్కర్. ( మార్ కొండయ్య. )డి. చంద్రశేఖర్. టీ. రంజాన్. మొగులేశ్వర్ రెడ్డి. కే ప్రభాకర్ రెడ్డి. కె. పెరుమాళ్. ఎం నాగరాజు మందడి. ఏ పవన్. ఏ కన్నయ్య. ఈ. సుబ్రహ్మణ్యం. కే రామయ్య. ఏ. సురేంద్ర నాయుడు. ఎం. నాగరాజు నాయుడు. పి సుధాకర్ రెడ్డి. మహాభారతానికి కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. ఈ మహాభారతంలో మిట్టపల్లి గ్రామంలో ధర్మరాజుల ఆలయంలో రోజు 2. గంటల నుండి 5 గంటల వరకు. గాన కోకిల నాట్య మయూరి. హరికథ తిరుపతి వాస్తవాలు గీతాంజలి భాగవతాన్ని నిర్వహిస్తారు. శివా డి గోవర్ధన్ వారి బృందం చే హరికథ జరుపబడును. గుడిపాల బాలమురుగన్ నాట్యం పుంజు రాతి నాటకం జరుగును. బంగారుపాలి మండలంలోని మిట్టపల్లి. సంక్రాంతి పల్లి. నూనె గుండ్లపల్లి. కలిపి రెడ్డి పల్లి. మహాసముద్రం తదితర గ్రామాల నుండి మహాభారతానికి . ప్రతిరోజు హరికథ అలా సేపం జరుపబడును. ఈ మహాభారతానికి స్థానిక సర్పంచి రమేష. ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. మహాభారతంలో పలువురు గ్రామస్తులు వారి ఆధ్వర్యంలో మహాభారతం నిర్వహించబడుతుంది. చాలా చక్కగా హరికథ కాలక్షేపం గీతాంజలిఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ లేక.... తిష్టేసిన రెవెన్యూ సమస్యలు

### నిరాశతో వెను తిరుగుతున్న రైతు సోదరులు




చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 22 మనం న్యూస్:: చిన్నగొట్టిగల్లు మండలానికి తహసిల్దార్ లేకపోవడంతో రెవెన్యూ సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయని పలువురు వాపోతున్నారు.

చిన్నగొట్టిగల్లు మండల తాసిల్దార్ గా భాధ్యతలు నిర్వర్తిస్తున్న జనార్ధన్ రాజు వ్యక్తిగత కారణాలవల్ల సెలవు లో ఉన్నారు. అయితే రెండు వారాలుగా ఇన్చార్జ్ బాధ్యతలు కూడా లేకపోవడంతో సర్టిఫికెట్స్ కోసం వస్తున్న ప్రజలు ఎవరిని కలిస్తే తమ సమస్యకు పరిష్కారం దొరుకుతుందో తెలియక నిరాశతో వెను తిరుగుతున్నారు. తాహాసిల్దారు లేకపోవడంతో భూ కబ్జాదారులు శృతివించిపోతున్నారు. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు చేసుకునే లబ్ధిదారులకు కులము ఆదాయము వంటి పత్రాలు తప్పనిసరి కావడం వల్ల, ఆయా సచివాలయాల పరిధిలో దరఖాస్తు చేసుకున్న గాని తహసీల్దార్ కార్యాలయంలోనే తమ దరఖాస్తులు ఆగిపోయాయని దరఖాస్తుదారులు వాపోతున్నారు. చిట్టెచెర్ల పంచాయతీ దాసరిగూడెం పరిధిలోఉన్న 10 59 సర్వే నెంబర్ చెరువులో రాజన్న అనే రైతు అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారని గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. ఇదే తీరుతో ప్రజలందరూ చెరువులో ఇండ్లు నిర్మిస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. చెరువు దురాక్రమణలను అరికట్టే విధంగా రెవెన్యూ సిబ్బంది చర్యలు చేపట్టాలని పలువురు కోరుతుండడం గమనార్హం.

# తొండవాడ గ్రామపంచాయతీలో"మహిళలతోముఖాముఖి"

### ముఖ్య అతిథిగా పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డి...

### "మహిళల అభివృద్ధే లక్ష్యం"గా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది..



చంద్రగిరి ఏప్రిల్ 22 మనం న్యూస్ : మండలంలోని తొండవాడ గ్రామపంచాయతీలో మంగళవారం ఉదయం మహిళలతో ముఖాముఖి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. తొండవాడ గ్రామానికి విచ్చేసిన సుధా రెడ్డికి పంచాయతీలోని కూటమి నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు శాలువాలు కప్పి, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలను ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. గ్రామంలోని మహాగణపతి స్వామికి, గ్రామ దేవత సత్యమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం,అధికారం చేపట్టిన తొమ్మిది నెలల్లోనే అభివృద్ధి పథంలో నియోజకవర్గం ముందుకు సాగుతోందని, పార్టీలకు సంబంధం లేకుండా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రగిరి నియోజకవర్గంలో 60 వేలకు పైచిలుకు ఉన్న దొంగ ఓట్లను తొలగించేందుకు కార్యకర్తలు ఒక యుద్ధమే చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారు. వారి సేవలను అభినందిస్తూ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తెలివైన మంచి నిర్ణయం తీసుకున్నారు. ఉచితాలకు లొంగకుండా అభివృద్ధిని కోరుకున్నారు. మహిళల నిర్ణయమే తుది నిర్ణయం అని మహిళల మద్దతుతోనే పులివర్తి నాని ఘన విజయం సాధించారు. మమ్మల్ని ఆదరించినందుకు చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు, ప్రత్యేకించి మహిళలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. గత ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ రూ.1000 పెంచుతామని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాల పాటు కొద్ది కొద్దిగా పెంచుకుంటూ వచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కసారిగా రూ.1000 పెన్షన్ పెంపు అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి దీనిని బట్టి మీరు అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ఉచిత గ్యాస్ కు సంబంధించి బ్యాంకులో ఆధార్ లింక్ అయి ఉండాలి. గ్యాస్ కనెక్షన్ వారి దగ్గర ఆధార్, అకౌంట్ రెండు గ్యాస్ కనెక్షన్ కు లింక్ అయి ఉండాలి. ఎవరికైనా ఉచిత గ్యాస్ డబ్బులు పడకపోతే వీటిని చెక్ చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉచితంగా అందిస్తున్న టైలరింగ్, డిజైనింగ్, అగర్‌బత్తి, కర్పూరం, పేపర్ ప్లేట్, మొబైల్ రిపేరింగ్ వంటి స్వయం ఉపాధి శిక్షణ పొందడంతో మహిళలు స్వతంత్రంగా సంపాదిస్తూ, కుటుంబం మరియు సమాజంలో గౌరవంగా జీవించేందుకు సహాయపడతాయని తెలిపారు. రాజకీయాలకతీతంగా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గత ఐదు ఏళ్లుగా వాయిదా పడిన చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయ నిర్మాణాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని బాధ్యతలు చేపట్టిన వెంటనే భూమిపూజ చేసి, ఆధునిక ప్రణాళికతో వేగంగా ప్రారంభించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల భద్రత కోసం "శక్తి యాప్" తీసుకొచ్చినట్లు డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని కోరారు. మహిళలు పంచాయతీలోని సమస్యలు అండర్ డ్రైనేజ్, వాటర్ ట్యాంకుల శుభ్రం, ఇంటి పట్టాలు, సీసీ రోడ్లు వంటి నూతన పెన్షన్ లు, అంశాలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వీటిపై స్పందించిన సుధా రెడ్డి త్వరలోనే వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని పంచాయతీలను అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం ముందుగా మహిళల ఆర్థికంగా ఎదుగుదలకు పెద్దపీట వేస్తుందని ఆమె పేర్కొన్నారు. మమ్మల్ని ఆదరించిన ప్రతి ఒక్కరికి మరోసారి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు.మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డికి టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మనీ యాదవ్ మేనల్లుడు తన్విక్ యాదవ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు.

# బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పిగొడదాం

### సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్



రాయచోటి ఏప్రిల్ 22 మనం న్యూస్ :దేశంలో భారతీయ జనతా పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదామని సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ పిలుపునిచ్చారు.సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆయన రాయచోటి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974 వ సంవత్సరం పశ్చిమబెంగాల్లోని నక్సల్ బరి ప్రాంతంలో భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పార్టీ ఏర్పాటు అయిందని గుర్తు చేశారు బడుగు బలహీన వర్గాల కోసం భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి భూమిని సాధించి పెట్టాలనే లక్ష్యంతో అధికార పార్టీలో ఉన్న భూస్వాములను వ్యతిరేకించి సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పార్టీ ఏర్పాటు అయిన ఆనాటి నుండి నేటి వరకు అనేక ఇబ్బందులను నిర్బంధాలను అధిగమించి జాతీయ స్థాయిలో వామపక్ష పార్టీలలో అగ్రగామిగా నిలిచిందన్నారు అందులో భాగంగానే బీహార్ చత్తీస్గఢ్ జార?ండ్ మహారాష్ట్ర రాష్ట్రాలలో శాసన సభ్యులను పార్లమెంట్ సభ్యులను కలిగి ఉన్న పార్టీ లిబరేషన్ పార్టీ అన్నారు బిజెపి ప్రభుత్వం భారతదేశ సంపదను ఆదానీ అంబానీలకు అప్పజెప్పడం కోసం ఖగర్ ఆపరేషన్ పేరుతో దండకారణ్యంలో ఆదివాసుల పైన నరమేధం సృష్టిస్తోందన్నారు దీనిని సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు అలాగే వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టి తద్వారా ఐక్యంగా ఉన్న భారత ప్రజల వద్ద అనైక్యత సృష్టించి భారతదేశాన్ని హిందువు దేశంగా ప్రకటించకూడదనే విధంగా చేస్తోందన్నారు ఇది సరైన పరిమాణం కాదని ఇదే కొనసాగితే ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చి ఆరకంగా బిజెపికి బుద్ధి చెప్పే పరిస్థితులు వస్తాయన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు రమణ రఘునాథ్ నాయుడు సుజాత పార్టీ సభ్యులు పెద్దన్న రామాంజి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ ఆశయసాధనకు కృషి చేద్దాం.

### అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నగిరిమడుగు కిరణ్ కుమార్



రాయచోటి ఏప్రిల్ 22 మనం న్యూస్: కామ్రేడ్ లెనిన్ మహనీయుని సేవలు చిరస్మరణీయం అని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నగిరిమడుగు కిరణ్ కుమార్ పేర్కొన్నారు రాయచోటి నగరంలో మంగళవారం రాయచోటి అన్నమయ్య జిల్లా %సూ×సూ% ప్రాంతీయ కార్యాలయంలో లెనిన్ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా ఆయనకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నగిరిమడుగు కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రష్యాలో జార్ చక్రవర్తుల నిరంకుశ రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి రష్యాలో బోల్షవిక్ రష్యాలో విప్లవాన్ని విజయపథంలో నడిపి నటువంటి ఘనత కామ్రేడ్ లెనిన్ అని పేర్కొన్నారు రష్యాలో ఫ్యూడలిజం వ్యతిరేకంగా సేద్యపు బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి శ్రామికవర్గ విముక్తి కొరకు అలుపెరుగని పోరాటం చేసినటువంటి ఘనత కామ్రేడ్ లెనిన్ అన్నారు కామ్రేడ్ లెనిన్ గారు 1870 ఏప్రిల్ 22న రష్యాలోని మాస్కోలో రైతు కుటుంబంలో జన్మించాడు విద్యార్థి దశలోనే విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై యూనివర్సిటీలో లా చదువుతుండగానే లెనిన్ విప్లవ విద్యార్థి ఉద్యమంలో పాల్గొనడం ఎంతో ఆయనను యూనివర్సిటీ నుండి డిస్మిస్ చేయడం జరిగింది కార్ల్ మార్క్స్ ఎంగెల్స్ రూపొందించిన మార్క్స్ మార్క్సిజం సిద్ధాంతాన్ని మరింత మరింత అభివృద్ధి చేసి దానిని మార్క్సిజాన్ని సజీవ మార్గదర్శిగా దాని ఆయుధంగా మలచుకుని రష్యాలో విప్లవాన్ని విజయవంతం చేశాడని తెలిపారు లెనిన్ సిద్ధాంత కర్త ఆచరణ ఆదర్శ విప్లవ భావాలు గల నాయకుడిని ఆయన ప్రపంచంలో ఉన్నటువంటి విప్లవకారులకు ప్రేరణ స్ఫూర్తిదాయకం ఆయన సిద్ధాంతాలు సూత్రాలు చిరస్మరణీయం పేర్కొన్నారు

రష్యా విప్లవం అనంతరం భూస్వాముల నుండి భూమిని స్వాధీనం చేసుకొని నిరుపేద రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు ఆకలితో అలమటించే ప్రజలకు కు ఆహారాన్ని పంచిపెట్టడం సోవియట్ యూనియన్ ఏర్పాటుచేసి శ్రామికులకు వాటిపై అధికారాన్ని ఇచ్చాడని దేశంలో ఉన్నటువంటి బ్యాంకులను పరిశ్రమలను మిల్లులను జాతీయం చేశాడు అని తెలిపారు ఈ ప్రపంచంలో మొట్టమొదటి సామ్యవాద ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రపంచంలోని శ్రామికులకు కార్మికుల జీవితాల్లో వెలుగు నింపి రష్యా విప్లవం ప్రపంచ విప్లవకారులకు ఆశాజ్యోతి లాంటిదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసా విద్యార్థి సంఘ నాయకులు అరవింద్ వెంకటరమణ రమేష్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.





## కూలీలకు గిట్టుబాటు వేతనం కల్పించండి: పిడి శ్రీనివాస ప్రసాద్

### ఆర్సీపురంలో ఉపాధి హామీ పనులు తనిఖీ చేసిన పిడి.

రామచంద్రపురం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు గిట్టుబాటు అయ్యే వేతనం కల్పించేలా పనులు చేపట్టాలని తిరుపతి జిల్లా డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని రాయల చెరువు, చుట్టుగుంట రామాపురం గ్రామలో ఉపాధి పనుల, పశువుల తాగునీటి తొట్టెలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులలో అక్రమాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఉపాధి హామీ పనులలో నాణ్యత పాటించాలని ఆదేశించారు. పని ప్రదేశంలో కూలీల మాస్టర్ ను తనిఖీ తనిఖీ చేశారు. కూలీలు గత రెండు మాసాలుగా ఉపాధి పనులకు బిల్లులు మంజూరు కాలేదని పిడి శ్రీనివాస్ ప్రసాదును అడిగారు. దీంతో ఆయన స్పందిస్తూ వీలైనంత త్వరలో కూలీలకు వేతనాలను బకాయిలు లేకుండా బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని తెలిపారు. వేసవి కాలంలో పశువుల దాహార్తి తీర్చేందుకు తాగునీటి తొట్టెల నిర్మాణాన్ని ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్నామన్నారు. పశువుల తాగునీటి తొట్టెల నిర్మాణం గ్రామాలలో సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుజాత, సాంకేతిక సహాయకులు గోపి, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో భూమి దినోత్సవం..!



చంద్రగిరి ఏప్రిల్ 22 మనం న్యూస్:మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో భూమి దినోత్సవం నుమంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎఫ్ఎస్ అధికారులు పి. వివేక్, ఎం.నరేందెరన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పి .వివేక్ మాట్లాడుతూ భూమిపై ప్లాస్టిక్ ప్రభావం మరియు మానవ జీవితంపైకలిగించే నష్టాలు గురించి వివరంగా తెలియజేశారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం భూమి సంరక్షణ కోసంసాంప్రదాయ పద్ధతులను పాటించడం ద్వారా భూమి మెరుగుపరచవచ్చని హితవు పలికారు.అనంతరం నరేందెరన్ మాట్లాడుతూవిద్యుత్ వినియోగాన్ని తగ్గించి,సమర్థవంతముగా వినియోగించాలి,అనే విషయంపైదృష్టి కేంద్రీకరించాలన్నారు.ప్రస్తుత కాలంలోజీవ ఇంధన వనరులను ప్రకృతి సిద్ధంగా మార్చి ఉపయోగిస్తే మార్గాలపైస్పష్టత నిచ్చారు.ఈ సందర్భంగా "సస్టైనబుల్ కుకింగ్ ఛాలెంజ్ ,నేచురల్ డైస్ తోపెయింటింగ్,జీరో వేస్ట్ ఇన్నోవేషన్ కాంటెస్ట్,క్రాఫ్టింగ్ నేచురల్ పెర్ఫ్యూమ్స్,"వంటి అనేక అంశాలతో కార్యక్రమాలు నిర్వహించబడాయి.విద్యార్థులుఈ కార్యక్రమంలోపాల్గొనిబహుమతులనుముఖ్య అతిథులు మరియు వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ టి. గిరిధర్ కృష్ణ తోకలిసి అందించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కే. కరుణాకరన్,రిజిస్ట్రార్ డాక్టర్ కే .సారధి,పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహద పడింది.

## స్విమ్స్ ఆధ్వర్యంలో ఉప్పలమర్తి, చిల్లమూరు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్



తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో మంగళవారం ఈశ్వరవాక పిహెచ్ సిలోని ఉప్పలమర్తి, చిల్లమూరు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. పింక్ బస్సుల క్యాంపులు నిడిగుర్తి పిహెచ్ సిలో... – ఏప్రిల్ 24న దుగ్గరాజపట్నం, తిరుమూరు. చిట్టమూరు పిహెచ్ సిలో... – ఏప్రిల్ 25న అరవపాళెం, ఆరూరు.– ఏప్రిల్ 28న యాకసిరి. మల్లాం పిహెచ్ సిలో... – ఏప్రిల్ 28న బి.కొత్తపాళెం.– ఏప్రిల్ 29న కోగిలి, మల్లాం–2. ఈ కార్యక్రమాల్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ రెడ్డి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య భాను, డాక్టర్ పద్మావతి, సర్పంచులు కె.కస్తూరి రెడ్డి, డి.విజయన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఎం.ఎల్లయ్య, పి.గురవయ్య, స్థానిక నాయకులు డి.బాబురెడ్డి, ఎస్.మనోజ్ రెడ్డి, ఒ.భాస్కర్ రెడ్డి, ఓమన్ రావు, మునిబాబు, ఎంఎల్ హెచ్ పిలు మాధురి, వెంకటేశ్వరి, ఏఎన్ఎంలు శైలజ, రజని, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన 7 వ పౌష్టికాహార పక్షోత్సవాలు .



కలికిరి ఏప్రిల్ 22 మనం న్యూస్: కలికిరి పట్టణం లోని బండకాడపల్లి అంగన్వాడి కేంద్రం లో 15 రోజుల పాటు నిర్వహించిన 7 వ పౌష్టికాహార పక్షోత్సవాలు మంగళవారం తో ఘనంగా ముగిశాయి. చివరి రోజు తల్లి గర్భస్థ దశ నుండి చిన్నారి రెండు సంవత్సరాల ఎదుగుదల వరకు వారి సంరక్షణ పై శ్రద్ధ వహించడం పై అవగాహన కల్పించారు. లబ్ధిదారులు స్వయంగా తమకు తామే వారి కి సంబంధించిన సమాచారాన్ని పోషణ ట్రాకర్ లో నమోదు చేసుకోవడంపై అవగాహన కల్పించారు. కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ (సీఎం ఏ ఎం )అమలు చేయడం ద్వారా పోషకాహార లోపాలను తగ్గించుకోవడానికి వారికి అవగాహన కల్పించారు. చిన్నపిల్లలలో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యపరమైన జీవనశైలిని అలవాట్లను నేర్పించారు. ఈ నెల 8 వ, తేదీ నుండి 22 వ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమానికి సహకరించిన గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అమ్మాజీ, ఏవి ప్రసన్న ,రెడ్డి రాణి ,జి పార్వతి, సూర్య కళ, తిరుమల, శ్రీలత ,ప్రమీల భాయ్, పి రాణి గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

కలికిరి ఏప్రిల్ 22 మనం న్యూస్ :స్థానిక ఎస్ డబ్ల్యూ ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంజలి దేవి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. 1970 సంవత్సరంలో మొట్టమొదటి అమెరికా సెనేటర్ గేలార్డ్ నెల్సన్ మరియు పర్యావరణ కార్యకర్త డెనిస్ హేస్ ప్రారంభించారని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం, ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

"మన శక్తి, మన గ్రహం" అనే థీమ్‌తో పునరుత్పాదక శక్తి మరియు దాని సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టి సారించనున్నారని తెలిపారు. పర్యావరణ సమస్యలపై పోరాడటానికి మరియు భూ తాపాన్ని నియంత్రించి మానవాళిని రక్షించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఈ థీమ్ పిలుపునిస్తుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులు, అధ్యాపకుల చే ప్రతిజ్ఞ చేయించారు. , మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం లో ఎన్. ఎస్. ఎస్. పి. ఓ. డా. ఎస్. గులాబ్ జాన్, కె. మాధవి, వి. స్వర్ణలత,టి. లిఖిత, జి. మాధవి, పి. హాజీరా, వి. కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

### మాజీ మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకోలి

### అన్నమయ్యా జిల్లా లక్కిరెడ్డి పల్లి జనసేన ఇంచార్జ్ నిమ్మన పల్లి పవన్ కుమార్ హెచ్చరిక



లక్కీ రెడ్డి పల్లి ఏప్రిల్ 22 మనం న్యూస్: జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తోన రోజూ పై నిప్పులు కురిపించిన జనసేన ఇంచార్జ్ నిమ్మన పల్లి పవన్ కుమార్ హెచ్చరించారు మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల గోశాల వ్యవహారంలో మాజీ మంత్రి రోజా చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు రోజా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు పవన్ కళ్యాణ్ ఆయన కుటుంబం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## కలిచెర్లలో రేషన్ బియ్యం సీజ్



పెద్దమండెం ఏప్రిల్ 22 మనం న్యూస: రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న నిందితున్ని అరెస్టు చేసి, బియ్యం సీజ్ చేసినట్లు పెద్దమండ్యం ఎస్సై పివి రమణ తెలిపారు రాయచోటి మాసా పేటకు చెందిన పీరు సాహెబ్ కుమారుడు కామనూరు చాన్ బాషా(34) పెద్దమండెం మండలంలోని కలిచర్ల చెరువు కట్టపై 407 కిలోల రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు పక్క సమాచారం అందిందన్నారు ఈ మేరకు వెంటనే సిబ్బందితో వెళ్లి ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యం సీజ్ చేసి నిందితుడు చాన్ భాషను అరెస్టు చేశామన్నారు

## ఫెయిలైతే జీవితంలో ఓడినట్లు కాదు

### వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నిస్సార్ అహ్మద్



మదనపల్లి ఏప్రిల్ 22 మనం న్యూస్. ఫయిలైతే జీవితంలో ఓడినట్లు కాదు, ఇప్పుడు తప్పితే సప్లిమెంటరీ అనే ఆప్షన్ ఉంది, పరీక్షలలో తప్పామని తొందర పాటు నిర్ణయాలు మంచిది కాదని, 10 వ తరగతి పరీక్ష ఫలితాల విడుదల నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విద్యార్థులకు సూచించారు. బుధవారం 10 వ తరగతి వస్తున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచలు చేశారని. రిజల్ట్ వస్తూ ఉంటాయి, పరీక్షలు వ్రాస్తే రిజల్ట్ రావడం కామనే, పాసైన వాళ్లు సంబరాలు చేసుకుంటే, ఫెయిలయ్యామని, మార్కులు తక్కువ వచ్చాయని కొందరు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారని ఇది సరైన సమయంలో సరైన విధంగా ఆలోచన చేసే సమయం అన్నారు. ఫెయిలైతే జీవితంలో ఓడినట్లు భావించవద్దని, ఒకటి రెండు సబ్జెక్టులు తప్పితే మళ్ళీ రాసుకోవడానికి ఇంటర్, ఇతర కోర్సులలో జాయిన్ కావడానికి సప్లిమెంటరీ అనే సెకండ్ ఆప్షన్ ఉందనే విషయం ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. తొందరపాటు నిర్ణయం తీసుకుంటే మీరే ప్రాణంగా బతికే మీ కుటుంబ సభ్యులు జీవితాంతం కన్నీళ్ల పెట్టుకుని బ్రతకడం జరుగుతుందని తెలిపారు. సప్లిమెంటరీలో పాస్ అయి మీ సత్తా చాటాలని కోరారు. పరీక్ష ఫలితాల నేపథ్యంలో ప్రతిఒక్కరూ ఆలోచన విధానంతో మెలగాలని సూచించారు.

## వెస్ట్ వరత్తురు గ్రామానికి విచ్చేసిన త్రిపుర గౌర్నర్ ఇంద్ర సేనా రెడ్డి.



గౌర్నర్ ను మర్యాద పూర్వకంగా కలసిన ఎమ్మెల్యే అధిమూలం. బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 22,మనం న్యూస్. తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం వెస్ట్ వరత్తూరుకు కు మంగళవారం త్రిపుర గౌర్నర్ ఇంద్రసేనారెడ్డివిచ్చేశారు. ఆయన కుటుంబ సభ్యులతో కలసి తమ బంధువు అయిన తిరుమెర్ల సుందరరామి రెడ్డి ఇంటికి విచ్చేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన ఇక్కడకు విచ్చేశారు. ప్రైవేట్ కార్యక్రమం కు విచ్చేసిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి దంపతులను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి అధిమూలం, టీడీపీ నాయకులు, కన్నయ్య నాయుడు, రమేష్, రవినాయుడు, రఘ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి కి ఎమ్మెల్యే ఆదిమూలం పుష్పగుచ్ఛం అందించి, శాలువ కప్పి, గజ మాలతో ఘనంగా సత్కరించారు.

అనంతరం వరదయ్యపాలెం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు,దిలీప్ రాయల్, బుచ్చినాయుడు కండ్రిగం మండల అధ్యక్షులు, హరిబాబు రెడ్డి,దిలీప్ రాయల్ గవర్నర్ ఇంద్రసేనారెడ్డి గారి దంపతులను దృశ్యాలువాతో సన్మానించారు,త్రిపుర గవర్నర్ ఇంద్ర సేనా రెడ్డి తెలుగు వారు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తి.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు లు ఆహ్వానం



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 22మనం న్యూస్: ఎస్సి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులును ఆహ్వానిస్తున్న ఎంపీడీఓ గిడ్డయ్య తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఎంపీడీఓ గిడ్డయ్య మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక రుణాలు సైట్ ఆన్ లైన్ ప్రారంభమైనదన్నారు . నేటి నుంచి మే నెల 10 వ తేది వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చునన్నారు.

అర్హతలు:1) లబ్ధిదారుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలి., కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలి.2) లబ్ధిదారుడు ఆంధ్రప్రదేశ్ కు చెంది ఉండాలి.3) లబ్ధిదారుల వయోపరిమితి 21 నుంచి 50 ఏళ్లు.4) లబ్ధిదారుడు దారిద్ర్యరేఖకు దిగువన (బిపిఎల్) కేటగిరీ కింద ఉండాలి.5) స్వయం ఉపాధి పథకాల రవాణా రంగానికి లబ్ధిదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.6) లబ్ధిదారునికి జనరిక్ ఫార్మసీ పథకాలకు డి.ఫార్మసీ/ బి.ఫార్మసీ/ ఎం.ఫార్మసీ ఉండాలి.కావాల్సిన పత్రాలు1. ఆధార్ కార్డు ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్ నెంబర్.2. రేషన్ కార్డు3. కులం మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రం4. రవాణాకు సంబంధించి అయితే డ్రైవింగ్ లైసెన్స్. అప్లికేషన్ లను జిరాక్స్ లతో 3సెట్ లను తమ కార్యాలయానికి చేర్చాలన్నారు.

## పదోన్నతులు కల్పించాలని ఆర్డీవోకు వీఆర్ఏలు వినతి.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 22,మనం న్యూస్: పదోన్నతులు కల్పించాలని గ్రామ రెవెన్యూ సహాయకులు ఉమ్మడి తిరుపతి రెవిన్యూ డివిజనల్ అధికారి బి.రామమోహన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ ఉమ్మడి తిరుపతి రెవిన్యూ డివిజన్ పరిధిలోని అర్హులైన గ్రామ రెవెన్యూ సహాయకులకు ఆఫీస్ సబార్డి నేట్ /వాచ్మెన్ ప్రమోషన్ విషయమై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని తొందరగా అర్హులైన వీఆర్ఏ ల సీనియా రిటీ లిస్టు తయారు చేసి డివిజన్ పరిధిలో గల మండలాలకు పబ్లిష్ చేయాలని కోరారు. ఆర్డీవో స్పందిస్తూ సీనియారిటీ లిస్టు మండలాలకు పంపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులు వై. లక్ష్మణ్, సాంబయ్య, అంకయ్య, నాగరాజు, బాబు, తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీస్ ఫలితాలతో మెరిసిన పలమనేరు ఆణిముత్యం రంపం శ్రీకాంత్.

### సివిల్ సర్వీస్ పరీక్ష ఫలితాలలో 904 ర్యాంక్ సాధించిన శ్రీకాంత్



రామచంద్రాపురం: ఈ సివిల్ సర్వీసెస్ పరీక్షా ఫలితాల చితూరు జిల్లా పలమనేరు వాసి రంపం శ్రీకాంత్ 904 ఆల్ ఇండియా ర్యాంక్ సాధించారు. రంపం శ్రీకాంత్ పాఠశాల విద్యాభ్యాసము పలమనేరు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ సిబిఐటీ హైదరాబాదులో, ఎంబీఏ ఐ ఐ ఎం బెంగళూరులో పూర్తి చేశారు. తర్వాత ప్రముఖ సంస్థ గూగుల్, అమ్మెజాన్ డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్ గా పనిచేస్తుబీ క్రమశిక్షణ పట్టుదలతో శిక్షణ లేకుండానే – స్వంత ప్రణాళికలతో నిర్విరామంగా కృషిచేసిన 2025 యు పి ఎస్ సి సివిల్ సర్వసెస్ ఉన్నతమైన ర్యాంకు సాధించినందుకు తల్లిదండ్రులు, రేణుక, నాగరాజు అత్తమామలు జ్యోత్స్న, చంద్రబాబు, భార్య శ్రావ్య బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు.

## చౌడంపల్లి పాఠశాలలో వీడ్కోలు సమావేశం



శాంతిపురం మండలం ఏప్రిల్ 22 మనం న్యూస్: మండల పరిధిలోని చౌడంపల్లి మండల ప్రజా పరిషద్ పాఠశాల నందు 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం జరిపారు విద్యార్థులు భవిష్యత్ బాగుండాలి వీరు ఉన్నత చదువులకు వెళ్ళాలని ఉపాధ్యాయురాలు పి భాను ప్రియ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో చౌడంపల్లి యూత్ శివ వారి సహచరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు ఎక్కడా అన్యాయం జరగరాదు

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, ఏప్రిల్ 22 మనం న్యూస్ఎస్సీ ఎస్టీలకు ఎక్కడా అన్యాయం జరగరాదని జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు

మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్లను ఆర్డిఓ ను అడిషనల్ ఎస్పీని డీఎస్పీ లను ఆదేశించారు వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష అఘాయిత్యాలు జరగకుండా పోలీసు రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని పేర్కొన్నారు ప్రతి మండలంలో ఆఖరి శనివారం రోజున సివిల్ రైట్స్ డే తప్పకుండా జరిపి దానికి సంబంధించిన నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు సామాజిక రుగ్మతలను దూరం చేసి అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా సమాజంలో సమానత్వం పై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు

గత సమావేశంలో చర్చించిన విషయాలపై జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జయప్రకాష్ వివరించగా ఆయా శాఖల నుండి హాజరైన అధికారులను జిల్లా కలెక్టర్ సంబంధిత అంశాలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు చాలా అంశాలు పరిష్కరించబడ్డాయని పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రెవెన్యూ మరియు పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ డిఆర్ఓ మధుసూదన్ రావు రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్ రాజంపేట మరియు మదనపల్లె డివిజన్ల డిఎస్పీలు డివిఎంసి కమిటీ సభ్యులు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాలొన్నారు.